بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 27.10.2017 (TELUGU)**

**తమ ఆధ్యాత్మికతను పెంచుకొనుము, తమ ఆధ్యాత్మికతను మెరుగుపరచుకొనుము.**
**సత్కర్మలలో ప్రగతి చెందుట, సత్కార్యములు చేయుట, పుణ్యములు చేయుట ఒక ముస్లింను నిజమైన విశ్వాసిగా చేయును. ఇందుకు సదా కృషి చేయవలెను.**
**అల్లాహ్ తఆలా పుణ్యమును చాలా ఇష్టపడునని, అతని ప్రాణుల పట్ల సానుభూతి చేయవలెనని అతడు కోరుకొనునని గుర్తుంచుకొనుము.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.10.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

మీ లక్ష్యము సదా فَاسۡتَبِقُوا الۡخَیۡرٰتِ (అల్ బఖరహ్:149) యుండవలెను. అనగా మీరు సత్కార్యములలో అహమహమికతో ముందడగు వేయుటకు సదా ప్రయత్నించుమని అల్లాహ్ తఆలా విశ్వాసులకు ఆదేశించెను. పుణ్యములు చేయువారిని, సత్కార్యములు చేయువారిని అల్లాహ్ తఆలా ఉత్తమ ప్రాణులుగా నిర్ణయించెను. అతడిట్లు తెలిపెను. اِنَّ الَّذِیۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۙ اُولٰٓئِکَ ھُمۡ خَیۡرُ الۡبَرِیَّۃِ ۔ (బయ్యినహ్:8) అనగా విశ్వాసమునవలంభించి, సత్కర్మలొనరించు వారే నిశ్చయముగా ఉత్తమోత్తమ ప్రాణులు. ఈ విషయమును వివరించుచు ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంక్షిప్తముగా ఇట్లనిరి. మానవుడు తన కర్తవ్యమును చెల్లించవలెను. సత్కర్మలలో ప్రగతి చెందవలెను. సత్కర్మలలో అభివృద్ధి చెందుట, సత్కర్మలు చేయుట, పుణ్యములను ఆచరించుట ఒక ముస్లింను, విశ్వాసిని నిజమైన విశ్వాసిగా చేయును. ఇందుకు ఎల్లప్పుడు ప్రయత్నించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని పంక్తులను నేనిప్పుడు ప్రస్తావింతును. పుణ్యము ఏమిటి ? బాహ్య రూపములో ఒక చిన్న పుణ్యము అల్లాహ్ తఆలా ప్రీతి పొందుటకు కారణమగునని తెలుపుచు వారిట్లనిరి. ఇస్లాం, అల్లాహ్ తఆలా వద్దకు చేరుటకు పుణ్యము ఒక మెట్టు. షైతాన్ ప్రతి మార్గములో ప్రజలను అడ్డుకొనును, సత్యము నుండి దూరముంచునని గుర్తుంచుకొనుము. ఉదా॥ అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَیُطۡعِمُوۡنَ الطَّعَامَ عَلٰی حُبِّہٖ مِسۡکِیۡنًا وَّیَتِیۡمًا وَّاَسِیۡرًا۔ (అద్దహ్ర్:9) అనగా వారు అన్నము అవసరమైనను దానిని, బీద వారికి, అనాథలకు, బందీలకు తినిపింతురు. రుచికరమైన భోజనమును **తఆమ్** అంటారు. భోజనము ముందున్నప్పుడు ఎవరైనా యాచకుడు వచ్చినచో అతనికి భోజనము అందించినచో ఇది సత్కార్యమనబడును. తాజా భోజనము నేను భుజిస్తాను, నిన్న మిగిలిన అహారము అతనికివ్వమని కుటుంబీకులకు చెప్పుట పుణ్యము కాదు. మానవుడు ఇంత వరకు లీనమైనప్పుడే అది నిజమైన సత్కార్యమనబడును. కనుక నిజమైన సత్కార్యము చేయుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలాపై సంపూర్ణ నమ్మకము లేనిదే ఈ సత్కార్యము ఏర్పడలేదు. ఈ విషయమును వివరించుచు వారొక చోట ఇట్లనిరి. సత్కార్యము కొరకు దేవునిపై నమ్మకము చాలా ముఖ్యము. ఒకరు ఇంట్లో చేయుచున్నది లేదా తెర చాటున చేయునది అధికారులకు తెలియదు. కాని అల్లాహ్ తఆలా ప్రతి విషయమును చూచుచున్నాడు. అల్లాహ్ తఆలాకు ప్రతి విషయము తెలుసునని విశ్వాసముండవలెను. కొన్ని పనులు మానవుడు గుప్తముగా చేయును. అల్లాహ్ తఆలా తప్ప బాహ్యముగా నన్నెవరు చూడడం లేదని అతనికి తెలుసు. అందుకే అతనికి భయము కూడ యుండదు. భయము లేనందున అతడు తప్పుడు పనులు కూడ చేయును. నిజమైన పుణ్యము చేయుటకు అల్లాహ్ తఆలాపై నమ్మకముండుట ఎంతో ముఖ్యము.

నిజమైన పుణ్యము గురించి వివరించుచు మరొక సందర్భమున వారిట్లనిరి. నిష్టాపరత అనగా దుష్టత్వ సూక్ష్మమైన విషయముల నుండి దూరముండుట. నేనెవరి ధనమును దొంగలించలేదు, దోచుకోలేదు, కనుక నేను సత్కార్యుడనని ఒక వ్యక్తి అన్నచో సత్కార్యము కాజాలదని గుర్తుంచుకొనుము. అక్రమంగా సంపాదించక పోవడం

సత్కార్యము కాదు. ఇటువంటి సత్కార్యము మహాత్ముని దృష్టిలో హాస్యాస్పదం. అతడీ పాపములకు పాల్పడినచో అనగా దొంగతనము లేదా దోచుకున్నచో అతనికి శిక్ష పడును. మానవజాతి సేవ చేయుట, దైవ మార్గములో సంపూర్ణ సత్యము, విశ్వసనీయతను ప్రదర్శించుట, అతని మార్గములో ప్రాణాలర్పించుటయే నిజమైన పుణ్యము. అందుకే ఇక్కడ ఇట్లనెను. إِنَّ اللَّهَ مَعَ الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ (అన్నహ్ల్:129) అనగా నిశ్చయముగా అల్లాహ్, ధర్మమును పాటించువారి, మేలు చేయువారితో నుండును.

చెడు కార్యము నుండి దూరముండుటయే అల్లాహ్ తఆలా దృష్టిలో ఇస్లాం అనబడదు. పాపములను వీడి సత్కార్యములను అవలంభించనంత వరకు ఈ ఆధ్యాత్మిక జీవితములో జీవించలేడు. ఇస్లాం బోధనల వాస్తవమేమనగా తమ ఆధ్యాత్మికతను పెంచుకొనుము. తమ ఆధ్యాత్మిక జీవితమును మెరుగుపరచుకొనుము. పాపములను వీడినంత మాత్రాన ఆధ్యాత్మిక జీవితము మెరుగుపడదు. పాపములను వీడి సత్కార్యములను పాటించుట అనివార్యము. పుణ్యములు ఆహారముతో సమానము. ఆహారము లేనిదే మానవుడు జీవించలేడు. సత్కార్యము పాటించనంత వరకు అర్థరహితమే. విశ్వాసములో పెరిగిన కొద్ది ఈ స్థితి లభించును. దేవునిపై నమ్మక ప్రామాణికము ఎట్లుండవలెను. మానవుని బాహ్యాంతరము ఒకే విధంగా యున్నప్పుడు ఈ స్థితి లభించును. కేవలము బాహ్య విశ్వాసము పనికిరాదు. ఒక విషము నష్టము కలిగించును, మానవుడు మరణించవచ్చునని నమ్మకమున్నట్లే నేను పాపములు చేసినచో అనుక్షణం నన్ను గమనించుచున్న దేవుడు శిక్షించుననే నమ్మకము కలిగియుండవలెను.

విశ్వాసము మరింత ధృడపడుటను వివరించుచు వారిట్లనిరి. ప్రతి పవిత్రత, పుణ్యము దేవునిపై గల విశ్వాసముపై ఆధారపడియుండును. దేవునిపై నమ్మకము ఎంత బలహీనంగా యుండునో సత్కర్మలలో కూడ అంతే బలహీనత, అలసత్వము ఏర్పడును. కాని విశ్వాసము ఎంత ధృఢంగా యుండునో, సమస్త లక్షణములతో సహా అల్లాహ్ తఆలాను ఎంతగా విశ్వసింతురో అంతగానే మానవుని కర్మలలో విచిత్ర మార్పులు ఏర్పడును. అల్లాహ్ తఆలా సర్వశక్తిమంతుడని, పరోక్ష జ్ఞాని, ప్రతి చోట నన్ను చూచుచున్నాడని మానవుడు నమ్మినచో విచిత్ర మార్పులు ఏర్పడును. దేవునిపై విశ్వాసమున్న వ్యక్తి పాపములకు పాల్పడలేడు. ఎందుకనగా ఈ విశ్వాసము అతని తుచ్ఛ శక్తులు, పాప అవయవములను కోసి వేయును. ఒకరి కనులు పీకివేయబడినచో అతడు చెడు చూపు ఎలా చూడగలడు, కనుల ద్వారా పాపమునకు ఎలా పాల్పడగలడు. చేతులు కోసివేసినచో ఆయా అవయవములకు సంబంధించిన పాపములు ఎలా చేయగలడు. ఇదే విధముగా ఒక వ్యక్తి ప్రశాంత ఆత్మ పొందిన స్థితిలో యున్నప్పుడు ప్రశాంత ఆత్మ అతన్ని అంధునిగా చేయును. అతని కనులలో పాప శక్తి యుండదు. అతడు చూడును కాని చూడడు.

అతని తుచ్ఛ, లైంగిక వాంఛలు, అంతరంగిక అవయవములు కోసివేయబడును. పాపములకు పాల్పబడగల శక్తులన్ని మరణించును. అవి పూర్తిగా కళేబరంగా మారును. అందరు అల్లాహ్ తఆలా ప్రీతికి లోబడి యుందురు. అతని సహకారము లేనిదే ఒక్క అడుగు ముందుకు వేయలేరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మా లక్ష్యము ఇది. అన్ని రకాల మలినమును మన ఆలోచన, మన మెదడు నుండి, మన కనుల నుండి, మన చెవుల నుండి తీసివేయవలెను. వినకూడదు కూడ. మన జమాఅత్‌నకు ఇది ఎంతో అవసరము. సంపూర్ణ సంతృప్తిని పొందుటకు సంపూర్ణ విశ్వాసము పొందవలసిన అవసరము గలదు. అల్లాహ్ తఆలాపై నిజమైన విశ్వాసము పొందుట మన జమాఅత్ ప్రధాన కర్తవ్యము. సత్కార్య కోనములను వివరించుచు వారిట్లనిరి. మానవుని కొరకు రెండు విషయములు చాలా అవసరము. పాపము నుండి దూరముండి, పుణ్యము వైపు పరుగెత్తవలెను. పుణ్యమునకు రెండు కోణములు గలవు. ఒకటి పాపమును వీడుట. రెండవది పుణ్యమును పెంచుకొనుట. పాపమును వీడుట పుణ్యమునకు ఒక వైపు కాగా పుణ్యము చేయుట రెండవ వైపు అనబడును. అనగా ఇతరులకు లాభము కలిగించుట. పుణ్యము చేయుచు ఇతరులకు లాభము అందించినప్పుడే అది సంపూర్ణ విశ్వాసమనబడును. ఇది జరగనంత వరకు మానవుడు పాపముల నుండి దూరముండలేడు. అల్లాహ్ తఆలా లక్షణములను తెలుసుకొనుటకు మానవుడు ఎల్లప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ చదువుచుండవలెను, అతని ఆదేశములను తెలుసుకోవలెను.

అల్లాహ్ తఆలాపై సంపూర్ణ విశ్వాసము ఏర్పడిన తరువాత పాపముల నుండి దూరముండు కారణమును వివరించుచు వారిట్లనిరి. దేవునిపై విశ్వాసము యున్నప్పుడే పాపముల నుండి దూరముండు దశ చేధించబడును.

దేవుని ప్రసన్నులు అవలంభించిన వారి మార్గములను అన్వేషించి వాటిని పాటించుట ద్వారా రెండవ దశ చేధించబడును. అల్లాహ్ తఆలా వారితో ఎలా వ్యవహరించెనో తెలుసుకున్నప్పుడే ఈ మార్గమును తెలుసుకోవచ్చును. పాపముల నుండి దూరముండు మొదటి దశ అల్లాహ్ తఆలా వైభవ లక్షణముల ప్రభవముతో లభించును. అతడు దుష్టుల శత్రువు. తన సమీపుల శత్రువులను అంతమొందించును. రెండవ దశ అల్లాహ్ తఆలా సౌందర్య ప్రభవముతో లభించును. ఇస్లామీయ వాడుకలో పవిత్ర ఆత్మ (రూహుల్ ఖుదుస్) అనబడు శక్తి, బలము అల్లాహ్ తఆలా తరపున లభించనంత వరకు ఏమియును సాధించలేము. ఈ శక్తి దేవుని తరపున లభించును. అది లభించగానే హృదయములో సంతృప్తి కలుగును. సహజంగానే పుణ్యముతో ప్రేమ, ఆసక్తి కలుగును. పుణ్యముల లోపల గల ఆనందము అతనికి కనిపించసాగును. అనుకోకుండానే వాటి వైపు పరుగెత్తును. పాప ఆలోచనతోనే అతని ఆత్మ కంపించును. అప్పుడతనికి తాజా తాజా కాంతులు లభించును. ఎప్పుడో ఒక సారి దఃఖకర స్థితి ఏర్పడినంత మాత్రాన మానవుడు గర్వపడకూడదు, ఇదే చివరి దశ అని భావించకూడదు. నమాజులో అప్పుడప్పుడు రోధించుట వలన మనసు మెత్తపడును. తమ ప్రగతి గురించి ఇదే చివరి దశ అని భావించకూడదు. ఈ దుఃఖము తాత్కాలికమే.

పాపముల నుండి పూర్తిగా దూరముండి, పుణ్యములను అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు సంపూర్ణముగా అవలంభించిన్నప్పుడే మానవునికి ఆధ్యాత్మిక ప్రగతి కలుగును. పుణ్యములను పొందుటను కూడ వారు వివరించిరి. ఇంతకు ముందు రెండు దశలుండెను. ఒకటి పాపమును వీడుట మరొకటి పుణ్యమును ఆచరించుట. ఇప్పుడు దాని రెండు భాగములను వివరించిరి. ఒకటి విధిగాంచినవి. మరొకటి అదనపు. విధి గాంచినవి అనగా మానవుడు తప్పక చేయవలసినవి. ఉదా॥ అప్పు తీర్చుట. విధిగావించినవే కాక ప్రతి పుణ్యముతో కొన్ని అదనపు ప్రార్థనలు కూడ యుండును. అనగా అతని కర్తవ్యమును మంచినది అదనపు అనబడును. ఉదా॥ ఉపకారమునకు బదులు ఉపకారముతో ఎక్కువ చేయుట అదనపు అనబడును. ఒకరు ఉపకారము చేసినచో అతని ఉపకారమును తీర్చవలెను. అంతకు మించి చేయుట అదనపు అనబడును. విధిగాంచినవాటిని పూర్తి చేయుట అనబడును. వీటితో కర్తవ్యములు పూర్తి అగును. తమ పనులను పూర్తి చేయగలరు. ఒక హదీసును వారిట్లు తెలిపిరి. దైవ మిత్రుల కర్తవ్యములు అదనపు వాటితో పూర్తి అగును. ఉదా॥ జకాత్‌తో ఇతర దానములు కూడ చెల్లింతురు. దేవుడు ఇటువంటి వారికి మిత్రుడగును.

నాకొక అనుచరుని వృత్తాంతము గుర్తుకొచ్చినది. అతడిట్లనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నేను నా అవిశ్వాస కాలములో చాలా దానములు చేసియుంటిని. వాటి ప్రతిఫలము నాకు లభించునా. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆ దానముల వల్లనే నేడు నీవు ఇస్లాంలో చేరినావు. ధర్మబద్ధమైన వస్తువులను కూడ హద్దులు దాటి వాడకూడదని తెలుపుచు వారిట్లనిరి. వాస్తవానికి ఇదే పుణ్యము. వారిట్లనిరి. ధర్మబద్ధమైన ప్రాపంచిక అభిరుచులు, ఆనందములను కూడ హద్దులు దాటి వాడకపోవడమే పుణ్యమనబడును. ఉదా॥ అన్నపానీయాలను అల్లాహ్ తఆలా నిషేధించలేదు. కాని ఇప్పుడొకడు ఆ అన్నపానీయాలనే తన పనిగా భావించెను. శక్తి లభించుటకు అన్నాపానీయాలలో అల్లాహ్ తఆలా ఒక రుచిని పెట్టెను. తద్వారా మానవుడు అల్లాహ్ తఆలా హక్కులను చెల్లించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పలావ్ అన్నము కూడ భుజిస్తారని ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై విమర్శ సంధించబడెను. హజ్రత్ ఖలీఫ అవ్వల్ ఇట్లనిరి. సందేశహరులు రుచికరమైన ఆహారములు భుజించకూడదని పవిత్ర ఖుర్ఆన్‌లో లేదా హదీసులలో నేనెక్కడ చదవలేదు. భుజించినచో ఏమగును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన ఆదర్శమునే మనము పాటించవలెను. ఒక అనుచరునితో వారిట్లు తెలిపియుండిరి. నేను మంచి ఆహారము కూడ భుజిస్తాను, మంచి దుస్తులు కూడ ధరిస్తాను. నేను వివాహములు కూడ చేసుకున్నాను. నాకు సంతానము కూడ గలదు. నేను నిద్రించుతాను కూడ. నేను ప్రార్థన కూడ చేస్తాను. నా ఈ ఆదర్శమును మీరు పాటించవలెను.

వారిట్లనిరి. అందరితో మంచిగా ప్రవర్తించవలెననే బోధన గలదు. నిజమైన విధేయత వహించవలెను. ఎందుకనగా అవి రక్షించును. వాటి వలన ప్రాణము, ధనము సురక్షితముగా యుండును. బంధువులతో మంచిగా వ్యవహరించుము. ఎందుకనగా బంధువులకు కూడ కొన్ని హక్కులు గలవు. కాని నిష్టాపరుడు కాని వారు, దురాచారములలో బంధీ అయినవారైన మా వ్యతిరేకుల వెనుక నమాజ్ చేయకూడదు. కాని వారితో మంచిగా వ్యవహరించగలరు. అందరికి మంచినే కోరవలెను. కాని ధార్మిక విషయములలో వారిని అనుసరించకూడదు.

పుణ్యమును ఎంత వరకు విస్తరించవలెనో తెలుపుచు వారిట్లనిరి. నా దృష్టిలో సానుభూతి పరిధి చాలా విశాలమైనదని గుర్తుంచుకోవలెను. ఏ జాతిని, వ్యక్తిని దూరముంచకూడదు. సానుభూతిని ముస్లిముల వరకు మాత్రమే పరిమితం చేయవలెనని మూర్ఖుల వలె నేను చెప్పను. మీరు దేవుని సమస్త ప్రాణులతో హిందువు లేదా ముస్లిం లేదా మరెవరైనను సానుభూతితో వ్యవహరించుమని నేను తెలుపుచున్నాను. సానుభూతిని తమ జాతి వరకు పరిమితం చేసేవారిని నేను ఇష్టపడను. తమ సానుభూతిని పరిమితం చేయకూడదని నేను పదే పదే ఉపదేశించుచున్నాను. సానుభూతి గురించి అల్లాహ్ ఆదేశించిన బోధనను అనుసరించుము. اِنَّ اللّٰہَ یَاۡمُرُ بِالۡعَدۡلِ وَالۡاِحۡسَانِ وَاِیۡتَآیِٔ ذِی الۡقُرۡبٰی అనగా పుణ్యము చేసేటప్పుడు మొదట మీరు న్యాయమును పాటించుము. మీతో మంచిగా వ్యవహరించి వారితో మంచిగా వ్యవహరించుము. రెండవ దశ ఏమనగా అంతకు మించి మీరతనితో వ్యవహరించుము. ఇది ఉపకారమనబడును. ఉపకార దశ న్యాయమును మించినది. ఇదొక గొప్ప పుణ్యము. కాని ఎప్పుడో ఒక సారి ఉపకారము చేసినవాడు ఎత్తి చూపవచ్చును. వీటన్నిటిని దాటి ఒక దశ గలదు. స్వంత ప్రేమను తలపించు విధముగా ఉపకారము చేయవలెన. ఇందులో ఉపకారమును ఎత్తి చూపలేడు. ఉదా॥ తల్లి తన శిశువును సంరక్షించినట్లు. సహజ స్థాయి వరకు పుణ్యమును చేర్చవలెను. ఒక వస్తువు అభివృద్ధి చెందుచు సహజ సంపూర్ణ దశకు చేరినప్పుడు అది సంపూర్ణమగును.

పుణ్యములు ఎలా యుండవలెననగా అనుక్షణం పుణ్యముల ఆలోచన కలుగవలెను. సహజ ఉత్సాహముతో చేయు మానవ సానుభూతి اِیۡتَآیِٔ ذِی الۡقُرۡبٰی అనబడును. ఈ క్రమ పద్ధతిలో దేవుని ఉద్దేశమిట్లుండెను. మీరు పూర్తిగా సత్కార్యులు కాదలచినచో తమ పుణ్యమును اِیۡتَآیِٔ ذِی الۡقُرۡبٰی స్థాయికి పెంచుకొనుము. అనగా సహజంగానే ఒక వస్తువు అభివృద్ధి చెందిదుచూ తన కేంద్రమునకు చేరనంత వరకు అది సంపూర్ణనతను పొందలేదు.

అల్లాహ్ తఆలాకు పుణ్యము చాలా ఇష్టము. అతని ప్రాణులతో సానుభూతి చేయవలెనని అతను కోరును. అతడు దుష్టత్వమును కోరినచో దుష్టత్వమును ఆదేశించును. కాని అల్లాహ్ తఆలా గొప్పతనము దీనిని మించి యున్నది. అతడు పవిత్రుడు, వూభవోపేతుడు. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు మనము పుణ్యములను చేయువారమగుటకు అల్లాహ్ తఆలా మనందరిరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా మన కొరకు విధించిన فَاسۡتَبِقُوا الۡخَیۡرٰتِ లక్ష్యమును చేరువారమగుదుము కాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ ప్రొ॥ మసూద్ అహ్మద్ ఆతిఫ్ గారి కుమారులైన గౌ॥ హామిద్ మఖ్సూద్ ఆతిఫ్ జమాఅత్ మురబ్బి, తన్జానియా జమాఅత్ మాజీ అమీర్ గౌ॥ అలీ సయీద్ మూసా గారు. గౌ॥ నుస్రత్ బేగం సాదిఖహ్ గారు దర్మ్యాల వర్ధా ప్రస్తుతం నివాసము రబ్వా మరణ వార్త తెలుపుచు వారి సద్గుణములను ప్రస్తావించిరి. జుమా నమాజ్ తరువాత వీరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ ప్రకటించిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................